క్లుప్తంగా

మహంకాళమ్మ ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి కొట్టు


అమ్మవారికి సారె తీసుకెళ్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలోని సీతా రాంపేటలో వేలసిన శ్రీ మహంకాళమ్మ ఉత్స వాలను ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారా యణ ఆదివారం ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు, చీరసారెను ఆయన సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు మాట్లా డుతూ నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు 44 ఏళ్ళుగా నిరాటంకంగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, కర్రి భాస్కరరావు, చెన్నా జనార్దన్, నవో దయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు, ఉత్స వాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి, రంగనాథుల కల్యాణం


కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: శ్రీ ఆండాళ్ గోదాదేవి తిరుక ళ్యాణ మహోత్సవం తణుకులో వైభవంగా నిర్వ హించారు. తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటే శ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల ముగింపు కార్యక్ర మంలో భాగంగా ఉదయం 10 గంటలకు డాక్టర్ గన్నవరపు శంకరశర్మ, వాడపల్లి చక్ర పాణి ఆచార్యులు బ్రహ్మత్వాన ఆలయ అర్చ కుడు గోవర్ధనం రవి సత్యకుమార్ పర్యవేక్ష ణలో గోదాదేవి, రంగనాథుల కల్యాణ ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్ర మంలో హౌసింగ్ బోర్డు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్తమూరి వెంకటరెడ్డి, పీపీ రంగరాజన్, ఉపాధ్యక్షుడు బొ ల్లింపల్లి ప్రభాకరరావు, కోశాధికారి పైడిము క్కల వెంకటేశ్వరరావు, కన్వీనర్ ఎస్.రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): ధనుర్మాస ఆఖరి రోజు భోగి పురస్కరించుకుని ఆదివారం స్థానిక శ్రీ కృష్ణయోగ ధ్యాన మందిరంలో శ్రీకృష్ణపర మాత్మకు పరివార దేవతలకు పూజలు జరి గాయి. అనంతరం గోదారంగనాథ కళ్యాణం వైభవంగా జరిగింది.

గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టింది నేనే

రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు


ముద్దాపురంలో సంక్రాంతి ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి దంపతులు

తణుకు టౌన్: తణుకు నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమా నికైనా తన హయాంలోనే శ్రీకారం చుట్టామని, ప్రతిపక్ష నాయ కులు గ్రామాల్లోని అభివృద్ధి పనులు జరగకుండా కోర్టులకు వెళ్ళి అడ్డుకుంటున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో మం త్రి కారుమూరి, ఆయన సతీమణి లక్ష్మీకిరణ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దా పురం గ్రామంలో బీసీల సామాజిక అవసరాల కోసం నిర్మించే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని స్థానిక టీడీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల కోసం త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని, ఈ మ్యానిఫెస్టోతో రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు గాలిలో కలసిపోతాయన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ప్రజల దగ్గరకు బస్సు యాత్ర చేపట్ట నున్నారని చెప్పారు. ఒకేసారి రాయలసీమ, ఉత్తరాంధ్రలో హెలీ కాప్టర్, బస్సుల్లో సుడిగాలి పర్యటనలు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టే బస్సు యాత్ర ప్రతిపక్ష పార్టీల ఆశలు కొట్టు కుపోతాయన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ ముగ్గులు

తెలుగువారి సంప్రదాయ పెద్ద పండుగ సంక్రాంతిలో మహిళలు వేసే ముగ్గులే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని రాష్ట్ర పౌర సర ఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సతీమణి లక్ష్మీకిరణ్ చెప్పారు. ముద్దాపురం లో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలకు కారుమూరి దంపతుల ఆధ్వర్యాన బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా ఫ్రిజ్, రెండో బహుమతి గ్రైండర్, మూడో బహుమతిగా మిక్సీ, ప్రోత్సాహక బహుమతులుగా ఫ్యాన్‌లు బహుకరించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతు లను మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణాదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, సొసైటీ అధ్యక్షుడు సైదు త్రిమూర్తులు, ఎంపీటీసీ కె.కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, నాయకులు ముళ్లపూడి బాబూరావు, కోనాల గ్రామ సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా భోగి పండుగ


పెంటపాడులో సంబరాల్లో పాల్గొన్న యువతులు, చిన్నారులు

పెంటపాడు: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముందుగా వచ్చే భోగిని ప్రజలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో మహిళలకు వివిధ సంఘాల ఆధ్వ ర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. భోగి మంటలు వేశారు. గ్రామ దేవతలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పెంటపాడు రెడ్ల రామాలయంలో ఉదయం నుంచి గొబ్బెమ్మలకు పూజలు చేసి సంప్రదాయ వస్త్రాలు ధరించి చిన్నారులకు భోగిపళ్ల పోశారు. ఏఎంసీ డైరెక్టర్ కర్రి వరహా లరెడ్డి, గ్రామ వార్డు సభ్యురాలు కర్రి ప్రియాంక పర్యవేక్షించారు. ప్రభుత్వ బేసిక్ స్కూలు వద్ద రెడ్డి యువజన సంఘం, నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించారు. పార్టీ నాయ కులు నల్లమిల్లి విజయానందరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, కర్రి వరహాలరెడ్డి, సుధా శ్రీనివాస రెడ్డి, బస్సుల రెడ్డి, మేడపాటి జనార్ధ నరెడ్డి, విద్యావేత్త విజయారెడ్డి, సామాజిక వేత్త కొవ్వూరి శ్రీనివాస రెడ్డి, వ్యాపారవేత్త నల్లమిల్లి గాం ధీరెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కరరెడ్డి, గోపిరెడ్డి, కళింగ లక్ష్మ ణరావు తదితరులు చిన్నారులకు బహుమతులు అందించారు.

అభివృద్ధిలో శరవేగంగా.. తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం అర్బన్ : విద్య, వ్యాపార రంగాల్లో తాడేపల్లిగూడెం పట్టణం జాతీ యస్థాయి గుర్తింపు పొందింది. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉల్లిపాయల వ్యాపారంలో నేటికీ తాడేపల్లిగూడెం ఆ స్థాయిని కొనసాగిస్తోంది. గత 20 ఏళ్ల నుంచి విద్యా రంగంలోనూ ఉన్నత విద్యా లయాల ఏర్పాటుతో జాతీయస్థాయికి చేరుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశా లతో పాటు సుమారు 10 ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రైవేటు కళాశాలలు, వాసవి, విజిట్, శశి, వైజ్ వంటి ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు జాతీయస్థాయి ప్రతిష్టా త్మక విద్యా సంస్థ అయిన నిట్ కూడా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం గమ నార్హం. దీంతో దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులూ ఇక్కడికి వచ్చి ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్నారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 80 గ్రామాల ప్రజలు నిత్యం పట్టణానికి వచ్చి వివిధ కార్యకలాపాలు నిర్వహించు కుంటున్నారు. అభివృద్ధి శరవేగంగా పెరుగుతుండటంతో 20 కిలోమీటర్ల వైశా ల్యం నుంచి 30 కిలోమీటర్ల వైశాల్యానికి పట్టణం విస్తరించడం గమనార్హం. పట్టణాభివృద్ధికి ఇక్కడి ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయడం తోడైంది.

భోగి సంబరాలు


తాడేపల్లిగూడెం (టీఓసీ): వాకర్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు


తణుకు అర్బన్: తణుకులో భోగి మంట వేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ ఆధ్వ ర్యాన ఆదివారం భోగి పండుగ నిర్వహించారు. సంప్ర దాయ దుస్తులను ధరించి అధ్యక్షుడు దూలం నాగరాజు ఆధ్వర్యాన వాకర్స్ వేడుకలకు హాజరయ్యారు. మాకా శ్రీనివాసరావు, నరసింహమూ ర్తి, వనచర్ల నాగేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, బుచ్చిరెడ్డి, షర్మిల, కె.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యాన..

తణుకు అర్బన్: తణుకు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమో రియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన సభ్యులు భోగి మంట వేశారు. స్థానికంగా ఉన్న ఎండిన చెట్లను తీసుకువచ్చి భోగి మంట రాజేసి భోగి పిడకలు వేసి శాస్త్రోక్తకంగా భోగి మంటను వేసి సందడి చేశారు.

పెదతాడేపల్లిలో..

పెంటపాడు: సంక్రాంతి సం బరాల్లో భాగంగా ఆలపాటి వెంక టేశ్వరరావు మెమోరియల్ ఆధ్వ ర్యాన ఆదివారం సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సం దర్భంగా రాష్ట్రస్థాయి ప్రో కబడ్డీ పోటీలను యువనేత కొట్టు విశాల్ ప్రారంభించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలు ముగి సాయి. కాగా విజేతలను నిర్వాహ కులు ప్రకటించారు. తాడేపల్లి గూడెం బాబులు టీం(ప్రథమ) రూ.20 వేలు, ఉండ్రాజవరరం టీం(ద్వితీయ) రూజ రూ.10 వేలు, అవినాష్ వారియర్స్, చింతలపూడి (తృతీయ) రూ.5 వేలు, రాజేష్ టీం (పోలవరం) రూ.2 వేలు అందించారు.